


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 14.08.2025 | సంపుటి : 2 | సంచిక :192 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI | Thursday | 14.08.2025 | volume : 2 | Issue : 192 | Pages : 8 | Cost : 2/-



03

## తెలంగాణపై కేంద్రం వివక్ష

- అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
- కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం

## రాఖీ సందర్భంగా ఆర్టీసీలో
# 3.68కోట్ల మంది రాకపోకలు

- అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు
- సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు.



03

## భారీ వర్షాలతో
# నిండుకుండలా సాగర్

### 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండ లా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్ ఫ్లోలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది.



03

## కోదండరామ్, అమీర్ అలీఖాన్
# నియామకంపై స్టే

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :



తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండ రామ్, అమీర్ అలీఖాన్ నియామ కాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది.



03



## త్వరలో పెరగనున్న
# భూముల రేట్లు

- భూముల విలువల పెంపు తొలుత ఓఆర్ఆర్ వరకు!
- ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు
- క్యాబినెట్‌లో చర్చించి, విలువల పెంపుపై నిర్ణయం
- మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలి
- రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణ శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

02


హైదరాబాద్, ఆగస్ట్ 13 :

రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు త్వరలోనే పెరగనున్నాయి. క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత భూముల విలువలను పెంచుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. తొలుత కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతం మీద సమగ్ర అధ్యయనం చేసి, ఎక్కడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. భూముల విలువల పెంపుపై జిల్లా కమిటీల నుంచి నివేదికలు వచ్చాక.. వాటిపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి, అమలుపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తోంది.



03

కంచగచ్చిబౌలి భూముల్లో
## పర్యావరణం పునరుద్ధరణ
తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన



04

## కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా
అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి



06

## భారత్ వెనక్కి తగ్గట్లేదు




# కుండపోత

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 23.3 సెం.మీ.
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలే
- నేడు మూడు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బుధవారం వర్షం దంచికొట్టింది. వాగులు, ఒర్రెలు పొంగిపొర్లాయి. చెరువులు అలుగు పోశాయి. వరద ధాటికి కొన్నిచోట్ల చెరువు కట్టలు, అలుగులు తెగిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పలుచోట్ల వరి, పత్తి పంట నీట మునిగింది. వరద ఉధృతికి వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో మారుమూల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 12 మండలాల్లో 11 నుంచి 19 సెం.మీ మధ్య, 50 మండలాల్లో 6 నుంచి 11 సెం.మీ మధ్య, మూడు మండలాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు మండలాలు మినహా.. మిగతా 616 మండలాల్లో వర్షంపాతం రికార్డయింది. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కుండపోతగా వర్షం పడింది.

03



04

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు
- యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు
- యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు

## రెండేళ్లయినా
# ఆరు గ్యారెంటీలేవీ?

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్, ఆగస్ట్ 13 :

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నిం చారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదం టూ మండిపడ్డారు.



03

# దాడి చేస్తే.. బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

### పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ

**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చోము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

# ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

### కనీస నిల్వలపై నిర్ణయం వాపస్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :** ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు- బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు- బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

# రాజస్తాన్ రోడ్డు ప్రమాదంలో 11మంది దుర్మరణం




**జయపుర, ఆగస్ట్ 13 :** రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు- చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు- స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు-ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

- 600 కోట్ల గుడ్ల అవినీతిపై ఆధారాలు చూపగలరా
- టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే మాట్లాడితే ఎలా
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై మండిపడ్డ అడ్లూరి

**జగిత్యాల, ఆగస్ట్ 13 :** గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ పక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్సి, ఎస్టి, బిసి,మైనారిటీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టె-ండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# కుండపోత

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 23.3 సెం.మీ.
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలే
- నేడు మూడు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు



**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. రాజధాని హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. పల్లె, పట్టణం తేడా లేకుండా చాలాచోట్ల రోడ్లు, కాలనీలపైకి వరదనీరు చేరడంతో జనజీవనం అతలాకుతలమైంది. ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జోరువాన కురిసింది. కన్నెపల్లి (మంచిర్యాల జిల్లా)లో అత్యధికంగా 23.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. భీమిని (మంచిర్యాల)లో 22.6, రెబ్బెన (కుమురం భీం)లో 22 సెం.మీ. వర్షం పడింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వచ్చే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. ఉరుములు మెరుపులు, గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం 7 నుంచి 12 సెం.మీ. వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ఉత్తర తెలంగాణలో 17వ తేదీన వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఆ జిల్లాల్లో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నిటికీ సెలవు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజధాని హైదరాబాద్‌లో బుధవారం భారీ వర్షం కురిసింది. దక్షిణ నగరంలోని మామిడిపల్లి, శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్ ప్రాంతాల్లో వరుణుడు బీభత్సం సృష్టించాడు. బాలాపూర్ మండలంలోని మామిడిపల్లిలో రాత్రి 9 గంటల వరకు 9.35 సెం.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదవగా, శంషాబాద్‌లో 8.7 సెం.మీ. వర్షం కురిసింది. హైటెక్‌సిటీ నుంచి ఖైరతాబాద్ వరకు ఓ మోస్తరు వాన కురవగా, ఉత్తర భాగంలోని శామీర్‌పేట, అల్వాల్, కొంపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. గగన్‌పహాడ్‌లో విమానాశ్రయం వైపు వెళ్లే బెంగళూరు హైవేపై మోకాల్లోతు నీరు ప్రవహించింది. నాలుగేళ్ల కిందట జల్‌పల్లిలో ఎదురైన తీవ్రమైన ముంపు సమస్య పునరావృతమైంది. పదుల కొద్దీ కాలనీలు నీట మునిగాయి. పాతబస్తీలోని యాకుత్‌పురలో మహ్మద్ గౌస్ అనే యువకుడు ప్రమాదవశాత్తు జారి నాలాలో పడగా.. హైడ్రా సిబ్బంది నిచ్చెన సాయంతో రక్షించారు. వర్ష హెచ్చరికలు, ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ప్రకటనలతో రహదారులపై వాహనాల రాకపోకలు ఓ మోస్తరుగానే కనిపించాయి. ఆదిలాబాద్ జిల్లా తాండూరులోని రైల్వే అండర్ బ్రిడ్జి నీట మునిగింది. ముందుజాగ్రత్తగా రైల్వే గేటును అధికారులు మూసివేశారు. భీమిని మండలం పెద్దపేట, రాజారం మధ్య వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. చిన్నతిమ్మాపూర్ వద్ద ఎర్రవాగు ఉప్పొంగింది. నల్లవాగు ఉప్పొంగడంతో పంట పొలాలు నీట మునిగాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షం దంచికొడుతుండడంతో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తిర్యాని మండలం మాణిక్యపూర్‌వాగు ప్రవాహ తీవ్రత కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫాబాద్‌లోని సందీప్‌నగర్‌లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## వర్షాలపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

భారీవర్షాల నేపథ్యంలో నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. రానున్న 72 గంటలు అధికారులు ఆయా కేంద్రాల్లోనే ఉండాలని, ప్రాజెక్టులు, ఆనకట్టలు, కాలువలు, చెరువులను 24 గంటలూ పరిశీలిస్తుండాలని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన ప్రాజెక్టుల వద్ద నీటి ప్రవాహ పరిస్థితి, కృష్ణా, గోదావరి నదులు, ఉపనదుల ఇన్‌ఫ్లో, ప్రాజెక్టుల నీటిమట్టాలు అడిగి తెలుసుకున్నారు. "జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు ఇతర అన్నివిభాగాల అధికారులతో నీటిపారుదలశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నష్టాలు వాటిల్లకుండా చూడాలి" అని ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సంయుక్త కార్యదర్శి కె.శ్రీనివాస్, ఈఎన్‌సీ అంజద్ హుస్సేన్, జిల్లాల సీఈలు పాల్గొన్నారు.

## వైద్యాధికారులకు మంత్రి దామోదర్ ఆదేశాలు

రాష్ట్రానికి మూడు రోజులపాటు భారీ వర్ష సూచనలున్నందున వైద్యాధికారులు, సూపరింటెండెంట్లు, ఆర్ఎంఓలు, డాక్టర్లు, సిబ్బంది కచ్చితంగా ఆసుపత్రుల్లోనే నివాసం ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో బుధవారం మంత్రి టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ..'ఈ మూడు రోజులు ఉండేందుకు అనుగుణంగా ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేసుకోవాలి. అందరి సెలవులు రద్దు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలి. ప్రసవం సమయం దగ్గరగా ఉన్న గర్భిణులను గుర్తించి వారిని ఇళ్ల నుంచి ఆసుపత్రులకు తరలించి సేవలందించాలి' అని పేర్కొన్నారు.

# త్వరలో పెరగనున్న భూముల రేట్లు


- భూముల విలువల పెంపు తొలుత ఓఆర్ఆర్ వరకు!
- ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు
- క్యాబినెట్‌లో చర్చించి, విలువల పెంపుపై నిర్ణయం
- మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలి
- రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణ శాఖలపై సీఎం సమీక్ష



**హైదరాబాద్, ఆగస్టు 13 :** రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు త్వరలోనే పెరగనున్నాయి. క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత భూముల విలువలను పెంచుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. తొలుత కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతం మీద సమగ్ర అధ్యయనం చేసి, ఎక్కడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. భూముల విలువల పెంపుపై జిల్లా కమిటీల నుంచి నివేదికలు వచ్చాక.. వాటిపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి, అమలుపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తోంది. విలువల పెంపును కోర్ అర్బన్ రీజియన్‌లో తొలుత అమలు చేసి, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం రెవెన్యూబీ స్టాంపులు, రిజిస్ట్రేషన్లుబీ గృహనిర్మాణ శాఖలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ భూముల విలువలు ఇప్పటికీ కోర్ అర్బన్ రీజియన్‌లో ఎకరా రూ.20 లక్షలు ఉందని.. బహిరంగ మార్కెట్‌లో మాత్రం ఎకరా రూ.10-20 కోట్ల మధ్య ఉందనే అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇలాంటి విలువలను రెండు, మూడు రెట్లు వరకు పెంచాలనే దానిపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుందామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. అలాగే ఓఆర్ఆర్ లోపల చాలా ప్రాంతాల్లో గజం భూమి ధర (రిజిస్ట్రేషన్ బుక్ వాల్యూ) రూ.2000-2500 లోపు ఉందని, అదే భూమి గజం రూ.30-50వేల మధ్య విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు వివరించినట్లు తెలిసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని, కలెక్టర్ల నుంచి తెప్పించే నివేదికల్లో పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్‌నంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. వారసత్వ, ఇతర మ్యుటేషన్ల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లైసెన్స్‌ సర్వేయర్లు భూములను సర్వే చేసి న తర్వాత వాటిని రెగ్యులర్ సర్వేయ ర్లు పరిశీలించాలని ఆదేశించారు. కోర్ అర్బన్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న 10సబ్ రిజిస్ట్రార్‌కార్యాలయాల నమూనాలను రేవంత్ పరిశీలించారు. ప్రతి కార్యాలయం లో పార్కింగ్, క్యాంటిన్, ఇతర మౌలిక వసతులుండేలా చూడాలని సీఎం సూచించారు.

# బెట్టింగ్ యాప్ కేసు

### ఇడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు- విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఇడి అధికారుల ఆరా తీసినట్లు- తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు- సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది. ఈ క్రమంలో వరుసగా సినీ నటులను విచారిస్తోంది. ఈ కేసులో ఇడి మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు

### కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ పక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

# సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

### రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు

**హైదరాబాద్,ఆగస్ట్13 :** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

# సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

### తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే : రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్13 :** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు.

# ఖజానా దొంగల పట్టివేత

### మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం

**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు-కున్నట్లు- సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు-కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

# బైక్‌ను తప్పించబోయి బోల్తాపడ్డ స్కూల్ బస్సు

**నాగర్ కర్నూల్, ఆగస్ట్ 13 :** నాగర్ కర్నూల్ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఓ బైక్ ను తప్పించబోయి స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ఘటన గన్యాగుల గ్రామ శివారులో చోటు- చేసుకుంది. బుధవారం ఉదయం పెద్దకొత్తపల్లి ఆల్ సెంట్స్ మోడల్ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే క్రమంలో బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో పొలంలో వారి నాట్లు- వేస్తున్న కూలీలు వెంటనే స్పందించి.. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్పగాయాలు కాగా.. మిగతా వారందరూ క్షేమంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్ర మాద సమయంలో బస్సులో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారు.

# కోదండరామ్, అమీర్ అలీఖాన్
# నియామకంపై స్టే



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :** సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

### గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది.

### అలీఖాన్ స్పందన

ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష

- అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
- కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శిం చారు. బుధవారం మంత్రి మాట్లా డుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచ స్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభు త్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ?

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణ లోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు– క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణ లో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు.

# కాళేశ్వరం జలాశయాలు నింపండి

- వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ



**సిద్దిపేట, ఆగస్ట్ 13 :** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్–6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### పౌరసత్వం తీసుకోక ముందే ఓటర్ల జాబితాలో
# సోనియా పేరు : భాజపా

**న్యూఢిల్లీ :** భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. "భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడింది" అని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### కంచగచ్చిబౌలి భూముల్లో
# పర్యావరణం పునరుద్ధరణ

**తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## గణేశ్ మండపాలకు జియో ట్యాగ్

**హైదారాబాద్, ఆగస్ట్ 13 :** గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు– చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు– నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు– చేయాలని సూచించారు.

### మేకకు ఆకుల కోసం వెళ్లి
# నాలాలో పడ్డ వ్యక్తి

**నిచ్చెన వేసి కాపాడిన స్థానికులు**


**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** మేకకు ఆహారం కోసం ఆకులు కోయడానికి వెళ్లిన ఓ వ్యక్తి.. పట్టుతప్పి నాలాలో పడిపోయాడు. హైదరాబాద్‌లోని పాతబస్తీ పరిధి యాకుత్‌పురాలో ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. గౌస్ అనే వ్యక్తి తన మేక కోసం ఆకులు కోస్తూ.. ఉధృతంగా ప్రవహిస్తున్న నాలాలో ప్రమాదవశాత్తూ పడిపోయాడు. స్థానిక ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ వాసే.. స్థానికుల సాయంతో అతడిని కాపాడారు. నిచ్చెన వేసి తాడు సాయంతో బయటకు లాగారు. అతడు క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల కురు–స్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.

### రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో
# 3.68 కోట్ల మంది రాకపోకలు

- అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు
- సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు– సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ–జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికుల ందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.



# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

**నాగార్జునసాగర్, ఆగస్ట్ 13 :** నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు– ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్ ఫ్లోలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ–ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?



బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి.

ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయంలోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించుకోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది.

ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగించుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

### అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :** దిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను ఎ తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది.



### వీధి కుక్కలపై సుప్రీం తీర్పు ఓ వెనకడుగు

సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. "దిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా?" అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. "వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనది" అని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

- ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే
- విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 :** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీం కోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు
- యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు
- యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు



**సిద్దిపేట, ఆగస్ట్ 13 :** యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేడు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం
- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు


**ఇస్లామాబాద్, ఆగస్ట్ 13 :** సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.



# శ్రీవారికి బంగారు లక్ష్మీ కానుక

### బెంగళూరు భక్తుడి విరాళం

**తిరుమల, ఆగస్ట్ 13 :** బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.



# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

- అల్లకల్లోలంగా సముద్ర తీరం
- అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు హెచ్చరిక

**మచిలీపట్నం, ఆగస్ట్ 13 :** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కోడూరు మండలం, పాలకాయతిప్ప వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఏడు నుంచి ఎనిమిది మీటర్ల ఉవ్వెత్తున అలలు ఎగసిపడుతున్నాయి. సముద్రం వద్దకు వెళ్లిన పర్యాటకులను స్థానిక పోలీసులు వెనక్కి పంపుతున్నారు.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వారికి సంబంధించిన వేట బోట్లు-, వలలు సురక్షిత ప్రాంతాల్లో భద్ర పర్చుకోవాలని మత్స్యశాఖ అధికారులు సూచించారు. సముగద్ర అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని కోడూరు మండల ఇన్‌ఛార్జి తాహసీల్దార్ సౌజన్య కిరణ్మయి హెచ్చరికలు జారీ చేశారు. ?మరోవైపు బంగాళాఖాతంలో మంగళవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం నంద్యాల, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వానలు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని వివరించింది.

### గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు

**గుంటూరు :** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు రైలు పట్టాల పైకి వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు పిడుగురాళ్ల-బెల్లంకొండ మధ్య వంతెన నంబర్-59 వద్ద చేరిన నీరు ప్రమాద హెచ్చరిక మార్క్‌కు చేరుకుంది. గుంటూరు-తెనాలి మధ్య వంతెన నంబర్-14 వద్ద, వెజెండ్ల-మణిపురం మధ్య వంతెన నంబర్-14 వద్ద కూడా అదే పరిస్థితి నెలకొంది. దీంతో రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని 30 కి.మీ. వేగంతో మాత్రమే వెళ్లాలని రైల్వేశాఖ తన సిబ్బందికి అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సిబ్బంది కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని, నీరు తగ్గిన తర్వాత మళ్లీ సాధారణ వేగం ప్రారంభమవుతుందని రైల్వే అధికారులు తెలిపారు.



### భారత సైన్యంలో అహీర్(యాదవ)
## రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** త్యాగానికి గుర్తుగా భారత సైన్యంలో అహీర్(యాదవ) రెజిమెంట్ను ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శ్రీ కృష్ణ సేవా ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ పూర రామ్మూర్తియాదవ్లు డిమాండ్ చేశారు. భారత్ సైన్యంలో అహీర్(యాదవ) రెజిమెంట్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న బీహార్ లో మొదలైన రెజాంగ్ల రాజ్ యాత్ర బుధవారం సూర్యాపేటకు చేరుకున్న సందర్భంగా యాదవ సంఘాల నాయకులు పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సైనికులు వీర మరణం పొందిన గడ్డపై ఉన్న మట్టితో కలశం ఏర్పాటు చేసిన ఊరూరా వారి త్యాగాలను తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ యాత్ర కాశ్మీర్, కన్యాకుమారి మీదుగా ఢిల్లీలో నవంబర్ 18న ముగుస్తున్నదన్నారు. భారత సైన్యంలో ఇప్పటికే యాదవులే అధికంగా ఉన్నారని వారి సేవలను గుర్తించి అహీర్(యాదవ) రెజిమెంట్ను ఏర్పాటు చేయాలన్నారు.అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్,కిరణ్,యాదవ సంఘాల నాయకులు తండు శ్రీనివాస్,ఐయ్య నారాయణ, పోలెబోయిన నర్సయ్యయాదవ్, కోడి సైదులు,ఎలగబోయిన మధు, మట్టిపల్లి సైదులు,మద్ది శ్రీనివాస్, అన్నమయ్య రాము,కోడి శివలతో పాటు యాదవులు పాల్గొన్నారు.



## డిసిఈబి పరీక్ష ఫీజు తగ్గించాలని డిఈఓకి వినతి

**యాదాద్రి భువనగిరి, రాజముద్ర న్యూస్:** డి సి ఈ బి పరీక్ష ఫీజు తగ్గించాలని బి స్మాట్ నేతల ఆధ్వర్యంలో బుధవారం డి ఈ ఓ కార్యాలయంలో ఏడి ప్రశాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బి స్మాట్ )రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలందర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాతో పోల్చినప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో డి సి ఈ బి కి ఫీజు ఎక్కువగా ఉందని ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లాని ఏ డి ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బి స్మాట్ అధ్యక్షులు మిరియాల దుర్గ ప్రసాద్ , కార్యదర్శి చిట్టి బాబు , కోశాధికారి ప్రభాకర్ రెడ్డి , రవీందర్ , ప్రేమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఆత్మకూర్ (ఎం),రాజముద్ర న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం ) మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన ఎడ్ల సంజీవ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఆర్బిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారిని పరామర్శించి వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.



## చేయూత పెన్షన్ దారుల
## ఆలేరు నియోజకవర్గ సన్నాహాక సభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ

**ఆలేరు, రాజముద్ర న్యూస్:** వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగు వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ, ఆలేరు పట్టణంలోని వై యన్ ఎస్ ఫంక్షన్ హాల్లో చేయూత పెన్షన్ దార్ల నియోజకవర్గ సన్నాహక సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు వి హెచ్ పి ఎస్ నేత జాలపు సిద్దా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభకు వి హెచ్ పి ఎస్ నేత లోడి ధనుంజయ్య గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెంచలేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు, ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు, అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 3 న హైదరాబాద్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఆలేరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు. ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ నాయకులు గుజ్జ అశోక్, బండ జహంగీర్, ఎం డి ఉస్మాన్, మల్గా సత్తయ్య, ఒంటరి మహిళ, వృద్ధుల వితంతువులు, బీడీ కార్మిక సంఘం నాయకులు దాస్యపు కవిత, లక్ష్మీ, అనిత, ఎమ్ ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్, అనుబంధ సంఘాల నాయకులు, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎమ్ ఆర్ పి యస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ, మైలారం జంగయ్య, ఆడెపు శ్రీనివాస్, బూడిద జానీ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సిరిపురం శ్రీనివాస్, జామ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, కందుల నర్సింగరావు, మైలారం రామకృష్ణ మాదిగ, బొర్రా నర్సింహ్మా, యాట చందు, బాషాబోయిన ఐలయ్య, హరి నాయక్ పాల్గొన్నారు.

## సంగెంలోని మూసి బ్రిడ్జిని
# పరిశీలించిన రాచకొండ సిపి, కలెక్టర్

- మూసి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రాచకొండ సి పి సుధీర్ బాబు
- వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**వలిగొండ, రాజముద్ర న్యూస్:** మండలంలోని మూసి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ హనుమంత రావులు అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండలంలోని సంగెం సమీపంలోని ఉధృతంగా నీరు ప్రవహిస్తున్న మూసి వంతెనను వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసీ పరివాహక ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. దీనికోసం అన్ని శాఖల అధికారులు పనిచేయాలని వారన్నారు. 72 గంటలు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపిన సమాచారం మేరకు మూసి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాలకు పురాతన ఇండ్లలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.వంతెన పై నీరు ప్రవహిస్తే ప్రయాణికుల రాకపోకలు నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భారీ వర్షా ప్రభావం వల్ల పోలీస్ సిబ్బందితో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండలంలోని వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యులతో మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భముగా సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త వహించాలని, రోగులకు సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని, ప్రజలకు సమయానుకూలంగా అందుబాటులో ఉండాలని వైద్యులకు సుచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జి జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎస్సై యుగేందర్ గౌడ్, మాజీ సర్పంచులు కీసర్ల రాంరెడ్డి, కాసుల కృష్ణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనలో
# విద్యార్థులు భాగంకావాలి

- భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలి
- ఎస్పి సూర్యాపేట జిల్లా కె.నరసింహ





**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** నషా ముక్త్ భారత్ అభియాన్, మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో గల జయ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై మాట్లాడారు.డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని, దృఢమైన సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం అవుతామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన ఆలోచనలను, అలవాట్లను నియంత్రనలో ఉంచుకోవాలని, విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు.పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు.యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పిన ట్లుగా దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందన్నారు, ఆలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారు అన్నారు,డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.దేశ ప్రగతికి యువత పునాదని అన్నారు. యువత కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని,చెడు మార్గంలో పయనించవద్దని కోరారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ కు బానిసలు కావద్దని ఎవరైనా చెడు మార్గంలో వెళ్తున్నప్పుడు తల్లిదండ్రులు దండిస్తారని,వారి మాటల విని చెడు స్నేహాలను వదులుకోవాలని అన్నారు.యువత కష్టాలను ఎదుర్కొని విజయాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఏపీజే అబ్దుల్ కలాం జీవితం సాధించిన విజయాల గురించి వివరించి విద్యార్థులను మోటివెట్ చేశారు జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధన కోసం నిరంతరం కూడా కృషి చేయాలని ఆయన అన్నారు.మనం ఏదైనా సాధించాలంటే ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని క్రమశిక్షణతో కష్టపడాలని నీకు నీవే యుద్ధానికి తయారు కావాలని, మీ అందరిని మంచి పౌరులుగా చూడాలన్నది మా ఆశ ఆకాంక్ష అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులది అయితే,సమాజంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా మార్చడం పోలీసుల విధి అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావము సోషల్ మీడియా ప్రభావము రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు ఏడుకొండలు శివతేజ పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ ఉపేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల లూటీ నుండి దేశాన్ని,
# వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం

### సిఐటియు, రైతు , వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు



**భువనగిరి, రాజముద్ర న్యూస్:** నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం, తెలంగాణ రైస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగంన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ నేడు అమెరికా టారిఫ్ ల లక్ష్యం ఒక్కటే మన సంపద, మన వనరులను దోసుకోవటం, ఆక్రమించుకోవటమే అని అన్నారు. మన దేశ కార్పొరేట్లు, కంపెనీలు మన సంపదను మోడీ ప్రభుత్వం అండతో కొల్లగొడుతున్నవని విమర్శించారు. మన వ్యవసాయం అంటే 70 లక్షల కోట్ల రూపాయల జిడిపి అని అన్నారు. మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు ఈ ఉత్పత్తిని ఆక్రమించు కోవటానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మన విశ్వగురుకు అమెరికను ఖండించే ధైర్యం లేదని అన్నారు. రైతులతో పాటు మొత్తం గ్రామీణ ప్రజల జీవితాలు చిందర వందర అవుతాయని ఆవేదన వెలిబుచ్చారు. భూములు, ఆహార భద్రత, వనరులు, అడవులు , ఉత్పత్తులు చివరికి రాజ్యాంగ స్ఫూర్తి కూడా కంపెనీల చేతుల్లోకి వెళ్తాయని అన్నారు. నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీని నేటి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు పోషిస్తున్నయని అన్నారు. ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించామని నేడు అదే స్ఫూర్తితో మన కార్పొరేట్ సంస్థల దోపిడిని, అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఓడించి దేశాన్ని కాపాడు కోవాలని, గ్రామలను, ప్రజలను రక్షించు కోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి ప్రజాసంఘాల నాయకులు యండి. బాబు, పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి, పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.



### కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## నూతన ఎస్సై అశోక్‌కు ఘన సన్మానం

**మోటకొండూర్, రాజముద్ర న్యూస్:** మోటకొండూర్ మండలం నాంచారి పేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ ,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన డి అశోక్ ను కలిసి శాలువాతో సన్మానించి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, చాడ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన పిఎసిఎస్ కార్యాలయాన్ని
## ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజపేట, రాజముద్ర న్యూస్:** బుధవారం రాజపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయాన్ని, గోదామును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు తీసుకెళ్తుందని అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి రాయితీ సౌకర్యాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తామని అన్నారు. సన్న వడ్లకు బోనసు క్వింటాల్ కు 500 రూపాయలు, రైతులకు ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు వడ్లను కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని అన్నారు, ఈ కార్యక్రమంలో, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆర్ శంకర్ సీఈవో, ఎస్ శ్రీధర్ రావు ఎండి షరీఫ్ అలీ, సిసి బ్యాంక్ మేనేజర్ రాజాపేట,గోంగిడి మహేందర్రెడ్డి చింతలపూడి భాస్కర్ రెడ్డి రాజపేట మండలం పిఎసిఎస్ చైర్మన్, డిసిసి గొల్లపల్లి పద్మజ,డైరెక్టర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగల్ గాని మల్లేశం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, ఏం సి డైరెక్టర్, చిలువేరు బాలరాజ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ రాజపేట పట్టణ ఇన్చార్జ్ ఐరన్ నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, మేడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వే వారికి ఈ నెల 18న శిక్షణ

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లాలో రెండవ విడత లైసెన్సు సర్వే సిస్టం క్రింద ఎంపిక కాబడిన (128) మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 18 వ తేది సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్లతో మగ్దుల్ చిట్టంపల్లిలో గల డి పి ఆర్ సి బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10:00 గంటల వరకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ఈనెల 18 సోమవారం నా ప్రజావాణి రద్దు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లాలో జరిగే స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారము సాయంత్రం స్వాతంత్య దినోత్సవ వేడుకలు కలెక్టేట్ కార్యాలయ ఆవరణలో జరుపుటకు ఏర్పాట్లు చేయాలనీ, గ్రౌండ్ అంతా డస్ట్ వేసి చదును చేసి సిద్దంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఈనెల 18 నా జరిగే ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా కల్లెక్టేట్ కార్యాలయానికి రాకుడదని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు కూలిపోయిన ఇల్లు

**వలిగొండ, రాజముద్ర న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల లక్ష్మమ్మ కు పెంకుటిల్లు ఉండడంతో రోజు కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా తడి భారీ కూలిపోయాయి. ఈమె కుమార్తెల పిల్లలు చేసింది ఈమెకు కుమారులు ఎవరు లేకపోవడంతో ఒంటరిగా జీవనం కొనసాగిస్తుంది. దీనితో నిరాశ్రయురాలయింది. కావున ప్రభుత్వం ఆదుకుని సహాయం చేయాలని కోరుకుంది. ఇట్టి కూలిపోయిన ఇల్లును మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జోగు సైదులు ఉన్నారు.

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఓ హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదీ విధించిన సంఘటన వికారాబాద్ జిల్లా లో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...2012 సంవత్సరంలో వికారాబాద్ లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఈరోజు జీవిత ఖైదు విధించారు. 2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు, అతని పెదనాన్న కుమారుడు మల్లేశం కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా భార్య భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 29.05.2012న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ లచ్చి రామ్ క్రైమ్ నంబర్ 143/2012, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని నిందితులు మిర్యాల రాజు, మల్లేశంలను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ బుధవారం తుది తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అభినందించారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్ఐ శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్ మరియు లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్ఐ)లను ఆయన పేరు పేరునా ప్రశంసించారు. నేరస్థులకు శిక్ష పడినప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# మదకద్రవ్యాల నిర్మూలనకై జిల్లా అధికారుల ప్రతిజ్ఞ

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** మాదక ద్రవ్యాల నిరోధకంపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర. ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓ వైపు టెర్రర్ ట్యాగ్.. మరోవైపు ప్రశంసలు

## పాక్‌పై అమెరికా రూటే వేరు

**యూఎస్ :** భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణం కొనసాగుతున్న వేళ అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. ఉగ్రవాద సంస్థలను అణచివేయడంలో పాకిస్థాన్ సాధించిందంటూ ప్రశంసలు కురిపించింది. పాక్‌లో ఇటీవల ఉగ్ర దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేసింది. ఉగ్రవాద వ్యతిరేక పోరుపై ఇస్లామాబాద్‌లో పాక్-అమెరికా ప్రతినిధులు చర్చలు జరిపిన అనంతరం ఇరు దేశాలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. లష్కరే తొయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టన్స్ ఫ్రంట్‌ను అమెరికా ఇటీవలే ఉగ్ర జాబితాలో చేర్చింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్థాన్‌కు పహల్గాం దాడితో సంబంధం ఉందని భారత్ నిరూపించిన సమయంలో అదే అమెరికా నుంచి ఇటువంటి ప్రకటన వెలువడటం గమనార్హం. "ప్రాంతీయంగా, ప్రపంచ శాంతిభద్రతలకు ముప్పుగా పరిణమించిన ఉగ్రవాద సంస్థలను కట్టడి చేయడంలో విజయం సాధించడంపై పాక్‌పై అమెరికా ప్రశంసలు కురిపించిం ది" అని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నట్లు పాక్ విదేశాంగశాఖ వెల్లడించింది. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, ఐఎస్ఐఎస్-ఖోరాసన్, తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ తదితర ఉగ్ర సంస్థల నుంచి పొంచి ఉన్న ముప్పును ఎదుర్కొనేందుకు సమర్థ వ్యూహాలపై ఇరు దేశాలు చర్చించినట్లు తెలిపింది. దీనికి ఒకరోజు ముందే బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, దాని అనుబంధ సంస్థ మాజిద్ బ్రిగేడ్‌లను అంతర్జాతీయ ఉగ్రసంస్థలుగా అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే.

**మంచి సంబంధాలు..** భారత్, పాకిస్థాన్‌తో సంబంధాల్లో ఎటువంటి మార్పు లేదని, మునుపటి మాదిరిగానే మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని అమెరికా ప్రకటించింది. రెండు దేశాల దౌత్యవేత్తలు నిబద్ధతతో పనిచేస్తున్నారని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారత్‌తో సహా సగం ప్రపంచంపై అణ్వాయుధాలు ప్రయోగిస్తామని పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ బెదిరింపులకు దిగిన నేపథ్యంలో యూఎస్ ఈ విధంగా స్పందించడం గమనార్హం.

# జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- రెడ్‌అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ
- అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- అనంతగిరి ట్రెకింగ్ మూసివేత
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరికి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్ ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లాలో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని, ప్రజలకు, పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. జిల్లా లో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు, అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ (ఎ ఎస్ వి ) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, సిభ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువేల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలుతో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో రేషన్ కార్డులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**ఆలేరు, రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని, కొల్లూరు గ్రామంలో, కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఏదైతే కాంగ్రెస్ పార్టీ మమేకం ప్రకారం మార్పు కోసం చేర్పు కోసం ప్రజలు ఆశీర్వదించారో, మమ్మీక ప్రకారమే ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని అన్నారు. గత పది సంవత్సరాల నుండి గత ప్రభుత్వంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రాంతాల ప్రజలకు అందుబాటులో అనేక సమస్యలతో ప్రభుత్వం ఇచ్చే పథకానికి ఒక దిక్సూచిగా ఉండే రేషన్ కార్డు ప్రక్రియను లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏదైతే స్వాగతించారు. ఆ మమేకం ప్రకారం పెళ్లయిన యువతీ యువకులకు ఒక చారిత్రాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ, బుధవారం రోజు ఈ కార్యక్రమం ఎంతో ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కుదేరకథలు అన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రైతు భరోసా ఆత్మీయ భరోసా రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు అర్హుడికి ఇచ్చేలా కృషి చేస్తామని అన్నారు. కొల్లూరు గ్రామంలో 50 జాతీయ ఉపాధి హామీ పథకం కింద, అండర్ డ్రైనేజీ పనుల సుధా పాలకాలను రిబ్బన్



కటింగ్ చేసి ప్రారంభించామని ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి రైతుకు చెరువుల ధార కుంటల ధార అందించడమే ప్రభుత్వ దేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆలేరు నీలం పద్మ వెంకటస్వామి, బండి నాగయ్య, బండ పర్వతాలు, మాజీ ఎంపిటీసీ కోటగిరి ఆంజనేయులు గౌడ్, ఆరే ప్రశాంత్ గౌడ్, అంగన్వాడి టీచర్లు జనగాం సుధా, కోటగిరి భాగ్యలక్ష్మి, రేషన్ డీలర్లు ధార సంధ్యారాణి, కొంతం రమాదేవి, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోన రోజు వెంకటేశ్వరరావు, ఆలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్, మాటూర్ కృష్ణ గౌడ్, తండు మధు గౌడ్, ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి మహేష్ కుమార్ గౌడ్, అందే అఖిల్, కోరుటూరి సత్యం, ఆలేరు ఏఎంసి డైరెక్టర్ చిల్లు కిష్టయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల దశరథ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారా బాలస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల వెంకటేష్, అచ్చినీ బిక్షం, మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఎండి మస్తాన్, బరపటి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండలో హార్ ఘర్ తిరంగా యాత్ర

**వలిగొండ, రాజముద్ర న్యూస్:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వలిగొండ పట్టణంలో హర్ ఘర్ తిరంగ్ యాత్ర, జాతీయ జెండా వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, యువకులు, ప్రతి ఒక్క పౌరుడు దేశం పైన, జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని. అదేవిధంగా దేశ వ్యతిరేక శక్తులను తిప్పి కొట్టాలని వారు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సీ,యన్ ,రెడ్డి,ఏలే చంద్రశేఖర్ , జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడిగే ఆనంద్, బచ్చు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బంధారపు రాములు, మైసొల్ల మచ్చ గిరి ఉప సర్పంచ్, మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి అమర్, మండలమహిళా మోర్చా అధ్యక్షురాలు చిన్నం అంజమ్మ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, బిజెపి మండల నాయకులు దయ్యాల వెంకటేశం, అప్పి శెట్టి సంతోష్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, దంతూరి అరుణ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శివరంజన్ రెడ్డి,కీర్తి వెంకటేశం, ఎర్రవోలు జంగయ్య, లింగస్వామి, బిక్షం, ఆవుల బిక్షం, కృష్ణ , రాజేశ్వర చారి, శ్రీను, లింగస్వామి పాల్గొన్నారు.



# పద్మశాలి ఆలేరు మండల కమిటీ సమావేశం

**ఆలేరు, రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో పద్మశాలి అధ్యక్షులు సామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంకం రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రచ్చ రాంనర్సయ్య, ఆలేరు మండల పద్మశాలి అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత భరోసా చేనేత కళాకారులకు త్రిఫ్ట పథకం చేనేత భీమ ఋణ మాఫీ, విషయంలో ప్రతి ఒక్క చేనేత కళాకారునికి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేలా కృషి చేయాలి. మూడు నెలలకు ఒకసారి మండల కమిటీ సమావేశాలు జరుపుకుంటూ చేనేత వ్యవస్థపై జీవనం కొనసాగిస్తున్న చేనేత కళాకారుల అభివృద్ధి కోసం వెన్నుదన్నుగా ఉంటూ చేనేత కలను కాపాడుకోవడంలో మనమందరం పాటుపడుతూ ముందుకు తీసుకుపోవాలని రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు పద్మశాలి ఆలేరు మండల కమిటీ సభ్యులందరు, ఆగస్టు 15 రోజున బి ఎం పి ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని, సమయం 9 గంటలకు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై ఈ యొక్క స్వాతంత్ర్య దినోత్సవ నికి అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో టంగుటూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ, నోముల వాసు దేవ్, కొలనుపాక గ్రామ పద్మశాలి అధ్యకులు మాజీ సర్పంచ్ ఎలగందుల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ నెంబర్ ఎలగందుల రామ ఋషి, మాజీ వార్డ్ నెంబర్ చింతకింది నరసింహులు, గుండు బిక్షపతి, అందే రాములు, రచ్చ ఆంజనేయులు, అంకం మల్లేశం, ఎలగందుల సిద్ధులు, ఎలగందుల చక్రపాణి, దాసి లక్ష్మీనారాయణ, సీత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నీలగిరి వార్త రిపోర్టర్‌కు ఆర్థిక సహాయం

## - నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** గత ఎనిమిది నెలలుగా ఆరోగ్యం పరిస్థితి సరిగ్గా లేక సర్జరీ అయ్యి రెస్ట్ తీసుకుంటున్న వికారాబాద్ జిల్లా నీలగిరి వార్త జిల్లా రిపోర్టర్ మహేందర్ ను నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ కలిసి తన బాగోగులు తెలుసుకొని తన వంతు సహాయ చేసి ధైర్యం చెప్పారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ తో పాటు ఏక్మామిడి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ. రిపోర్టర్ మహేందర్ పరిస్థితి అర్థం చేసుకొని పెద్ద మనసుతో తనకు తోచిన సహాయంతో పెద్ద మనసు చాటుకున్న కొండలు యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మహేందర్ కు ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బంది ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉండి పరిస్థితిని అర్థం చేసుకొని సహాయం చేయడానికి నవాబుపేట్ మండల నాయకులు ఎల్లప్పుడు కృషి చేస్తారని అన్నారు. భయపడకుండా ధైర్యంగా ఉండాలని త్వరలో కోలుకొని మళ్ళీ రిపోర్టర్గా వార్తలు రాసి మంచి పేరు తెచ్చుకోవాలని నీకు ఎలాంటి ఇబ్బందులు కాంగ్రెస్ నాయకులు మాతోపాటు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జ్ భీమ్ భరత్ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. భీమ్ భరత్ తో మాట్లాడి త్వరలో అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఉన్న ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ట్రంప్ టారిఫ్‌ల వేళ..

## మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ :** పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహా దారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధా ని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

# దివ్యాంగురాలిపై అత్యాచారం..

## నిందితులపై పోలీసుల కాల్పులు

**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్ లో దారుణం చోటు చేసుకుంది. దివ్యాంగు రాలైన ఓ మహిళను ఇద్ద రు యువకులు వెంబడిం చి.. నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఘటన జరిగి న 24గంటల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. దివ్యాంగురాలైన ఓ మహిళ (21) బలరాంపుర్ జిల్లాలోని తన ఇంటికి వెళ్తుంది. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమెను వెంబడించారు. కిడ్నాప్ చేసి.. నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీల్లో రికార్డయ్యాయి. బాధితురాలు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని పొలాల్లో ఆమె పడి ఉండటం గుర్తించి.. ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఉన్నతాధికారుల నివాసాలకు కొంత దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

# గూగుల్ క్రోమ్ కొనుగోలుకు పర్‌ప్లెక్సిటీ భారీ ఆఫర్



కృత్రిమ మేధ స్టార్టప్ కంపెనీ పర్‌ప్లెక్సిటీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఓపెన్ సోర్స్ వెబ్‌బ్రౌజర్ గూగుల్ క్రోమ్‌ను కొనేందుకు ఆసక్తి చూపింది. అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ కంపెనీ గూగుల్‌కి మొత్తం 34.5 బిలియన్ డాలర్లు ఆఫర్ చేసినట్లు సమాచారం. ఇది పర్‌ప్లెక్సిటీ కంపెనీ మొత్తం విలువ కంటే ఎక్కువ కావడం గమనార్హం. బ్రౌజర్ విషయంలో గూగుల్ క్రోమ్ గుత్తాధిపత్యం కొనసాగుతోంది. దాన్ని విక్రయించాలని అమెరికా ప్రభుత్వం నుంచి ఓ వైపు ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో పర్‌ప్లెక్సిటీ నుంచి ఈ భారీ ఆఫర్ రావడం గమనా ర్హం. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం.. ఈ డీల్‌ను పూర్తి చేసేందుకు పర్‌ప్లెక్సిటీ బయటి పెట్టుబడిదారుల సాయం తీసుకోనుంది. బహుళ పెట్టుబడిదారులు ఈ లావాదేవీకి పూర్తిగా ఫైనాన్స్ చేయడానికి అంగీకరించారని కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ దిమిత్రి షెవెలెంకో పేర్కొన్నారు. కంపెనీ జులైలో తాజాగా 100 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ ఫండింగ్ రౌండ్‌లో కం పెనీ మొత్తం విలువ సుమారు రూ.1.57 లక్షల కోట్లుగా లెక్కగ ట్టారు. ఆ లెక్కన చూస్తే కంపెనీ విలువ కంటే గూగుల్ క్రోమ్‌కు ఆఫర్ చేసిన మొత్తం దాదాపు డబుల్ అనే చెప్పాలి.



## ఓలా ఎలక్ట్రిక్ నుంచి స్పోర్ట్స్ స్కూటర్?

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన పోర్ట్‌ఫోలియోను విస్తరించే సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా స్పోర్ట్స్ స్కూటర్లను ఆవిష్కరించనున్నట్లు సమాచారం. ఆగస్టు 15న దీనిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఓలా తన వార్షిక 'సంకల్ప్' కార్యక్రమానికి ముందే స్పోర్టియర్ వెర్షన్‌లో కనిపిస్తున్న ఓ స్కూటర్ టీజర్‌ను బుధవారం విడు దల చేసింది. సొంత ఏఐ 'కృత్రిమ్' ఫీచర్స్‌తో ఈ స్పోర్ట్స్ స్కూటర్లు రానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. టీవీఎస్, యమహా వంటి కంపెనీలు ఇప్ప టికే స్పోర్ట్స్ స్కూటర్ల విభాగంలో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఓలా మూడోతరం జనరేషన్ స్కూటర్లను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.

## నా కంటే ఎక్కువగా నన్ను.. గౌతమ్ గంభీర్ నమ్మాడు : ఆకాశ్ దీప్



తన మీద తనకన్నా.. టీమ్‌ఇండియా కోచ్.. గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ నమ్మకం ఉందని.. భారత బౌలర్ ఆకాశ్ దీప్ అన్నాడు. తెందూల్కర్- అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియా, ఇంగ్లాండ్‌లో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. ఈ టూర్ సందర్భంగా తనకు భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నుంచి సంపూర్ణ మద్దతు లభించిందని అతడు ఆనందం వ్యక్తం చేశాడు. అయిదు టెస్ట్‌ల సిరీస్‌లో.. ఆకాశ్ దీప్ మూడు మ్యాచుల్లో పాల్గొన్నాడు. ముఖ్యంగా ఓవల్‌లో జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్‌లో అతడు బ్యాట్‌తోనూ అద్భుతంగా రాణించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన సమయంలో.. నైట్ వాచ్‌మ్యాన్‌గా వచ్చిన అతడు ఏకంగా 66 పరుగులు చేశాడు. ఈ క్రమంలో యశస్వి జైస్వాల్‌తో కలిసి 131 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దీని ఫలితంగా టీమ్‌ఇండియా 396 పరుగుల భారీ స్కోర్ చేయగలిగింది. అలాగే బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 6.. ఇలా మొత్తంగా అతడు పది వికెట్లు పడగొట్టాడు. టీమ్‌ఇండియా విజయంలో తనవంతు పాత్ర పోషించాడు. 'గౌతమ్ గంభీర్ చాలా అద్భుతమైన కోచ్. అతడు ఎప్పుడూ.. మాలో ప్రేరణ కలిగిస్తూ ఉంటాడు. నన్ను నేను నమ్మినదానికంటే.. అతడు నన్ను ఎక్కువ విశ్వసిస్తాడు' అని ఆకాశ్ దీప్ వివరించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ నైపుణ్యాల గురించి కూడా ఆకాశ్ దీప్ మాట్లాడాడు. 'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన సారథి. ఐపీఎల్ లో ఇప్పటికే కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకున్నాడు. అయితే.. అంతర్జాతీయంగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించడం ఇదే తొలిసారైనప్పటికీ, అతడు అలా కనిపించడం లేదు. ఎంతో అనుభవమున్న కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. గిల్ నాకు చాలా మద్దతునిచ్చాడు. గత సంవత్సరం నేను అతడి సారథ్యంలోనే దులీప్ ట్రోఫీ ఆడాను. అతడు మైదానంలో చాలా కూల్‌గా ఉంటాడు. గిల్ మెదడులో ఎన్నో ఆలోచనలుంటాయి' అని ఆకాశ్ దీప్.. శుభ్‌మన్ గిల్‌ను కొనియాడాడు.

# ఐసీసీ వన్డే ర్యాంకులు..

### టాప్-2లో మనోళ్లే



తాజాగా.. ఐసీసీ బుధవారం విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో 784 పాయింట్లతో శుభ్‌మన్‌గిల్ మొదటి స్థానంలో నిలిచాడు. 756 పాయింట్లతో రోహిత్ శర్మ రెండో స్థానం దక్కించుకున్నాడు. నిజానికి హిట్‌మ్యాన్ ఐపీఎల్ తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. అయినప్పటికీ రెండో స్థానానికి ఎగబాకడం గమనార్హం! పాకిస్థాన్ క్రికెటర్ బాబర్ అజామ్.. వెస్టిండీస్‌తో జరుగుతున్న సిరీస్‌లో బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. దీంతో అతడు 751 పాయింట్లతో, మూడోస్థానానికి పడిపోయాడు. విరాట్ కోహ్లీ 736 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. 708 పాయింట్లతో శ్రేయస్ అయ్యర్ ఎనిమిదో స్థానం దక్కించుకున్నాడు. కేఎల్ రాహుల్ 15వ స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డేల్లో చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడారు. ప్రస్తుతం వీరు ఆస్ట్రేలియా టూర్ కోసం సన్నద్ధమవుతున్నారు. అక్టోబర్ 19 నుంచి 25 వరకు టీమ్‌ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు వీరిద్దరూ తమ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత వీరు ప్రస్తుతం వన్డే క్రికెట్ మీదే తమ దృష్టి కేంద్రీకరించారు. కోహ్లీ.. 2023 నుంచి వన్డేల్లో 61.47 సగటుతో ఆడుతున్నాడు. ప్రస్తుతం ఈ ఫార్మాట్లో ఇదే అత్యధిక సగటు. అలాగే రోహిత్ శర్మ 2023 నుంచి వన్డేల్లో 117 స్ట్రైక్ రేట్‌తో 1,702 పరుగులు చేశాడు. 1,000కి పైగా పరుగులు చేసిన బ్యాటర్లలో ఇదే అత్యధిక స్ట్రైక్ రేట్.

**ఐసీసీ వన్డే ర్యాకింగ్స్..**

1.శుభ్‌మన్ గిల్ - భారత్ - 784 పాయింట్లు
2.రోహిత్ శర్మ- భారత్- 756 పాయింట్లు
3.బాబర్ అజామ్ - పాకిస్థాన్- 751 పాయింట్లు
4.విరాట్ కోహ్లీ- భారత్- 736 పాయింట్లు
5.డారిల్ మిచెల్ - న్యూజిలాండ్- 720 పాయింట్లు
6.చరిత్ అసలంక- శ్రీలంక- 719 పాయింట్లు
7.హ్యారీ టెక్టర్ - ఐర్లాండ్- 708 పాయింట్లు
8.శ్రేయస్ అయ్యర్- భారత్- 704 పాయింట్లు
9.ఇబ్రహీం జద్రాన్- అఫ్గానిస్థాన్- 676 పాయింట్లు
10.కుశాల్ మెండిస్- శ్రీలంక- 669 పాయింట్లు



## కలిసొచ్చిన ద్రవ్యోల్బణ గణాంకాలు

### 24,600 ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలు, ఆటో, మెటల్, ఫార్మా షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనాలకు తగ్గట్టు రావడంతో సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేట్లలో కోత ఉంటుందన్న అంచనాలతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించాయి. దేశీయంగానూ రిటైల్ ద్రవ్యోల్బణం 8 ఏళ్ల కనిష్ఠానికి చేరడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఈ క్రమంలో నిఫ్టీ మళ్లీ 24,600 స్థాయిని అందుకుంది. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 80,492.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,235.59) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 80,683.74 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 304.32 పాయింట్ల లాభంతో 80,539.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 131.95 పాయింట్ల లాభంతో 24,619.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, ఎటెర్నెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.68 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,364.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## అమెరికా టారిఫ్‌ల ప్రభావం

## ఇప్పుడే అంచనావేయలేం

### సీఈఏ అనంత నాగేశ్వరన్





రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావాన్ని ఇప్పుడే అంచనావేయడం తొందరపాటు చర్య అని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వి.అనంత నాగేశ్వరన్ వెల్లడించారు. ఇప్పటి వరకు భారత ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న సంకేతాలు ఏమీ కనిపించలేదని చెప్పారు. ఈ ఏడాదికి భారత ఆర్థిక వ్యవస్థ 6.3 నుంచి 6.8శాతం వృద్ధి నమోదు చేయవచ్చని అంచనావేశారు. దేశంలోని రాజకీయ స్థిరత, భారీ మార్కెట్ అవకాశాలు, బలమైన లేబర్‌మార్కెట్, స్థిరంగా పెరుగుతున్న ఆర్థిక వృద్ధి వంటి అంశాలను పరిశీలిస్తే.. తయారీ సంస్థల ఏర్పాటుకు అత్యుత్తమ ప్రదేశమన్నారు. భారత్ సెమీకండెక్టర్లు, కృత్రిమ మేధ రంగంలో పోటీ పడేందుకు కీలక చర్యలు తీసుకొంటోందని నాగేశ్వరన్ పేర్కొన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత వస్తువులపై అమెరికా 25శాతం టారిఫ్‌లు విధిస్తోంది. ఆగస్టు 27 నుంచి ఇవి 50శాతానికి చేరనున్నాయి. రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతుల కారణంగా ఈ అదనపు పన్ను విధిస్తోంది. ఈ చర్యలను భారత విదేశాంగశాఖ తీవ్రంగా వ్యతిరేకించింది. అకారణంగా తమను లక్ష్యంగా చేసుకొన్నట్లు ఆరోపించింది. 2022లో ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. మాస్కో నుంచి భారత్ కారు చౌకగా చమురు కొనుగోలు చేసింది. ఇది పశ్చిమ దేశాలకు కంటగింపుగా మారింది. భారత్ ఎగుమతులకు అతిపెద్ద మార్కెట్లలో అమెరికా కూడా ఒకటి. 2024-25లో భారత్ 86.51 బిలియన్ డాలర్ల విలువైన వస్తువును ఎగుమతి చేసింది. దీంతో 40.82 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులును సాధించింది.

# కామన్వెల్త్ గేమ్స్ 2030..

## బిడ్ దాఖలుకు ఐవోఏ ఆమోదం

అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే 2036 ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు ఆసక్తిగా ఉన్నామని కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ కోసం బిడ్ దాఖలు చేయడానికి భారత ఒలింపిక్ అసోషియేషన్ ఆమోదం తెలిపింది. ప్రత్యేక సాధారణ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ కోసం బిడ్లను దాఖలు చేసేందుకు ఆగస్ట్ 31 తుది గడువు.

**ఇప్పటికే లెటర్ అందజేత..**

2030 ఎడిషన్ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని ఐవోఏ గత మార్చిలోనే ఇంట్రెస్ట్ ఆఫ్ హోస్టింగ్ అంటూ లెటర్‌ను పంపింది. ఈ పోటీలకు అహ్మదాబాద్ వేదికను కేంద్ర మంత్రిత్వ శాఖ ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఒలింపిక్స్ 2036 పోటీలకు అనుమతి లభిస్తే అహ్మదాబాదే కేంద్రబిందువు కానుంది. భారత్ ఆతిథ్యంలో 2010 కామెన్వెల్త్ గేమ్స్ జరిగిన సంగతి తెలిసిందే.

**ఆ రెండు కూడానూ..**

ఇప్పటికే భారత్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భువనేశ్వర్ వేదికగా కాంటినెంటల్ టూర్ బ్రాంజ్ లెవల్ పోటీలు జరిగాయి. భవిష్యత్తులో మరిన్ని పెద్ద టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఏఎఫ్ఐ మాజీ ప్రతినిధి, ప్రస్తుత వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లె సుమిరివాలా తెలిపారు. ప్రతి రెండేళ్లకు జరిగే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు అతిథ్యం ఇవ్వాలని ఉందని పేర్కొన్నారు. 2029లో భువనేశ్వర్, 2031లో అహ్మదాబాద్‌లో పోటీలు నిర్వహించేందుకు సిద్ధమని వెల్లడించారు.





## అవి ఇల్లీగల్ యాప్స్ అని మీకు తెలియదా..?

### రైనాను విచారించిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించి సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారిస్తోంది. అందులో భాగంగా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాను కూడా విచారించింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను అతడి ముందు ఉంచినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 1Xbet ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌నకు రైనా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్‌ను కూడా ఇప్పటికే ఈడీ విచారించింది. ఇవాళ సురేశ్ రైనా విచారణ ముగిసింది.

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో మీ పాత్ర ఏంటి? 1Xbet మాత్రమే కాకుండా ఇంకేమైనా ప్రమోట్ చేశారా?
- మీకు ఈ ప్లాట్‌ఫామ్‌లతో ఏదైనా ఒప్పందం లేదా లావాదేవీలకు సంబంధించి రికార్డులు ఉన్నాయా? మీకు ఏ కంపెనీ ద్వారా, ఎలా చెల్లింపులు జరిగాయి?
- మీరు లేదా మీ తరఫున ఎవరైనా సరే ఈ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి లీగల్ స్థితిని చెక్ చేశారా?
- మీకు ఎప్పుడైనా గ్యాంబ్లింగ్, అన్‌స్కిల్ బేస్డ్ గేమ్స్ అనిపించలేదా? వారి ఆల్గారిథమ్ గురించి ఏమైనా అవగాహన ఉందా?
- భారత చట్టాల ప్రకారం ఇలాంటి యాప్స్ ఇల్లీగల్ అని మీకు తెలియదా?
- 1Xbet నిర్వాహకులతో మీరు ఎప్పుడైనా నేరుగా లేదా పరోక్షంగా కాంటాక్ట్ అయ్యారా?
- ఆన్‌లైన్ బెట్టింగ్ పూర్తిగా నిషేధం ఉన్న రాష్ట్రాల్లోనూ మీరు ఈ ప్లాట్‌ఫామ్ గురించి ప్రమోట్ చేశారా?

## వారం రోజుల్లో సరెండర్ కావాల్సిందే

### : సుశీల్ కుమార్‌కు సుప్రీం ఆదేశం



ఒలింపిక్ పతకాల విజేత సుశీల్ కుమార్ బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. వారం రోజుల్లో సరెండర్ కావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. గత మార్చి 4న దిల్లీ హైకోర్టు జారీ చేసిన బెయిల్ ఉత్తర్వులను జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ రద్దు చేసింది. జూనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్ సాగర్ ధన్కర్ హత్య కేసులో సుశీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. తన కుమారుడి హత్య కేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న సుశీల్ కుమార్‌కు ఇన్ని రోజులు బెయిల్ ఇవ్వడంపై సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కుమార్ తరఫున ప్రముఖ న్యాయవాది మహేశ్ జెత్మలానీ, ధన్కర్ తరఫున సిద్ధార్థ మృదుల్ వాదనలు వినిపించారు.

**ఇదీ కేసు..**

2021లో దిల్లీ ఛత్రసాల్ స్టేడియంలో ధన్కర్‌తోపాటు అతడి ఇద్దరు స్నేహితులపై సుశీల్ కుమార్ దాడి చేశాడని కేసు నమోదైంది. తీవ్ర గాయాలతో ధన్కర్ ప్రాణాలు విడిచినట్లు పోస్టుమార్టంలో తేలడంతో అరెస్ట్ నుంచి 18 రోజులపాటు సుశీల్ కుమార్ తప్పించుకొన్నాడు. చివరికి ముంద్కా ప్రాంతంలో ఓ జాతీయ స్థాయి అథ్లెట్ వద్ద నగదు తీసుకొని పారిపోతుండగా దిల్లీ పోలీసులు పట్టుకున్నారు. దీంతో బెయిల్ వచ్చే వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కుమార్‌ను రైల్వేశాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. అక్టోబర్ 2022లో దిల్లీ ట్రయల్ కోర్టు సుశీల్ కుమార్ సహా 17 మందిపై వివిధ అభియోగాలను నమోదు చేసింది. ఇందులో హత్య, అల్లర్లు, నేరపూరిత కుట్ర, దోపిడీ, ఆయుధాల చట్టం సెక్షన్లు ఉన్నాయి. దిల్లీ పోలీసుల ఛార్జ్‌షీట్ ప్రకారం కుట్రలో కుమార్ కీలక పాత్రపోషించినట్లు పేర్కొన్నారు. మరోవైపు కుమార్ మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చాడు. మూడున్నరేళ్లపాటు జైలులో గడిపిన తనకు బెయిల్ మంజూరు చేయాలని గత మార్చి 4న దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. అతడి వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు మళ్లీ సుప్రీంకోర్టు బెయిల్ రద్దు చేయడంతో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది.





## చైనాకు భారత్ నుంచి డీజిల్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలు భారత్-చైనాను వ్యాపార పరంగా దగ్గర చేస్తున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆయన పెనాల్టీ, టారిఫ్ విధించడంతో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. భారత్‌లోని నయార ఎనర్జీపై ఐరోపా సమాఖ్య దేశాలు ఆంక్షలు విధించడంతో.. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గంగా బీజింగ్‌ను ఎంచుకొంది. 2021 తర్వాత తొలిసారి ఈ సంస్థ తన డీజిల్ షిప్‌మెంట్‌ను చైనాకు తరలించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది. నయార ఎనర్జీలో 49శాతం వాటా రష్యా పెట్రోలియం దిగ్గజం రోస్‌నెఫ్ట్‌కు ఉంది. అమెరికా, ఐరోపా దేశాల ఆంక్షలకు భయపడి ఇప్పటికే మైక్రోసాఫ్ట్ సంస్థ దానికి డేటా సేవలను నిలిపివేసింది. దీనికి తోడు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా సేవలను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో నయార ఈఎం జెనిత్ నౌక 4,96,000 బ్యారెళ్ల అల్ట్రాలో సల్ఫర్ డీజిల్‌తో జులైన 18న చైనాకు బయల్దేరింది. వాస్తవంగా ఇది మలేషియాకు చేరుకోవాల్సి ఉండగా.. ఐరోపా సమాఖ్య ఆంక్షలను విధించడంతో..మలక్కా జలసంధిలో మార్గం మళ్లించుకొంది. తాజాగా చైనాలోని జౌషాన్ రేవు దిశగా ప్రయాణిస్తోందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. తాజాగా ఆంక్షల నేపథ్యంలో నయార ఎనర్జీ ముందుగానే చెల్లింపులు చేయడం లేదా లెటర్ ఆఫ్ క్రెడిట్‌లు ఇవ్వడం చేయాలని కోరుతోంది. ఈ ఏడాది జులై నుంచి ఐరోపా సమాఖ్య అమల్లోకి తెచ్చిన 18వ ఆంక్షల ప్యాకేజీ కారణంగా ఈ సంస్థ సమస్యలను ఎదుర్కొంటోంది. దీనిలో రష్యా నుంచి చమురు దిగుమతి, ధర 47.6 డాలర్లకు పరిమితం చేయడం వంటివి దీనిలో ఉన్నాయి.

రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.





# కూలీ, వార్-2లకు పోటీగా ధూమకేతు

## బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ

ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ- పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ- పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు- అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు- మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ



మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్త్ -టైమ్ జోడీ కడుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.

# నానితో శేఖర్ కమ్ముల మూవీ

## టాలీవుడ్‌లో తాజా చర్చ

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.



ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు.

# 'కూలీ' విషయంలో నాకు భయం లేదు : శ్రుతి హాసన్

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 'కూలీ' హంగామా కొనసాగుతోంది. అగ్రకథానాయకుడు రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ప్రీతి అనే పాత్రలో శ్రుతి హాసన్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'కూలీ' చిత్రం రజనీకాంత్ అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తుందని వారిలో జోష్ పెంచారు. "ఇందులో అగ్రహీరోలు రజనీకాంత్, నాగార్జున, ఆమిర్ ఖాన్ ఇలా ఎంతో మంది ఉన్నారు. నా పాత్రకు గుర్తింపు ఉండదేమో అనే భయం నాకు లేదు. ఎందుకంటే లోకేశ్ ఈ సినిమాను అద్భుతంగా రూపొందించారు. ప్రతి పాత్రకు న్యాయం చేసే విధంగా స్క్రిప్ట్ రాశారు. అందరి పాత్రలు భిన్నంగా ఉంటాయి. రజనీకాంత్‌తో వర్క్ చేస్తూ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన సెట్‌లో ఉంటే ఎంతో సందడిగా ఉంటుంది. ఆయనను చూడటమే ఒక అద్భుతం" "తెరపై ప్రీతిని చూసేందుకు అందరిలాగే నేనూ ఎదురుచూస్తున్నా. 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్' వంటి సినిమాలతో వరుస విజయాలు సొంతం చేసుకున్న లోకేశ్ 'కూలీ'తో మరోసారి అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఆయన సినిమాల్లో ప్రేక్షకులకు నచ్చే యాక్షన్ సన్నివేశాలుంటాయి. భావోద్వేగాలతో పాటు వినోదానికి కూడా లోటుండదు. 'కూలీ' ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గదు. ముఖ్యంగా రజనీ అభిమానులకు ఇదో సర్‌ప్రైజ్. లోకేశ్ నాకు ఈ కథ చెప్పగానే అంగీకరించా. ప్రీతి పాత్ర మహిళలందరికీ నచ్చుతుంది" అని శ్రుతి ధీమా వ్యక్తం చేశారు.



# పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

## రాజసాబ్ విడుదలపై ప్రభావం

టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడి యా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడి యా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నా యి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడి యా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్‌లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజా సాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అం దించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ




ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణా ల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# సింపుల్ లుక్‌లో ఇవానా..

## అచ్చ తెలుగింటి కోడలిలా ఉన్నావంటూ కామెంట్స్

'లవ్ టుడే' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన యంగ్ హీరోయిన్ ఇవానా గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే తెలుగు ఆడియన్స్‌లో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ చిత్రంలో చెప్పే 'చెప్పు బుజ్జి కన్నా' డైలాగ్ కుర్రకారును కట్టిపడేసింది. దీంతో ఈ భామకు వరుస అవకాశాలు తలుపు తట్టాయి. అలా రీసెంట్‌గా శ్రీ విష్ణు నటించిన 'సింగిల్' మూవీలో నటించి మెప్పించింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. ప్రస్తుతం కోలీవుడ్‌లో కొన్ని సినిమాలతో బిజీ హీరోయిన్‌గా రాణిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ చిన్నది తన ఇన్‌స్టా లో కొన్ని ట్రెడిషనల్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో కలంకారీ బ్లౌజ్ అండ్ ఖాదీ కాటన్ శారీ కట్టుకొని హెయిర్ లీవ్ చేసుకుని చాలా సింపుల్ లుక్‌లో కనిపిచింది. అలాగే తన వాలు కళ్లతో వయ్యారంగా చూస్తూ మెస్మరైజ్ చేసింది. ప్రస్తుతంఇందుకు సంబంధించిన పిక్స్ నెట్టింట వైరల్‌గా మారగా.. వాటిని చూసిన నెటిజన్లు తెలుగింటి కోడలిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com